జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
సోమవారం సెప్టెంబర్ 21, 2026 పేజీలు:09





## చిన్న వార్వాల్‌లో ఘనంగా మహా రక్తదాన శిబిరం

మోదీ జన్మదిన వేడుకల సందర్భంగా 'సేవా సంకల్ప యాత్ర'లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహణ




# పాలమూరు ప్రాజెక్టులకు వేగం

- ఉద్దండపూర్ భూసేకరణకు రూ.560 కోట్లు..
కరివెన పనులు వచ్చే ఏడాదిలోగా పూర్తి చేస్తాం
- దేవరకద్రలో రూ.183 కోట్లతో హెచ్ ఏ ఎం రోడ్లు :
మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



# పాలమూరు ప్రాజెక్టులకు వేగం

మొదటిపేజీ తరువాయి

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**
పాలమూరు ప్రాంతానికి సాగునీరు అందించడమే లక్ష్యంగా పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన ఉద్దండపూర్, కరివెన తదితర సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.ఆదివారం దేవరకద్ర నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డితో కలిసి కురుమూర్తి స్వామి దేవస్థానం ఘాట్ రోడ్డు పనులను మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

**ఉద్దండపూర్ భూసేకరణకు రూ.560 కోట్లు:**
ఉద్దండపూర్ ప్రాజెక్టు భూసేకరణ కోసం రూ.560 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. కరివెన రిజర్వాయర్ కాలువల పనులను కూడా వేగవంతం చేసి వచ్చే ఏడాదిలోగా ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.భూసేకరణ, కాలువల నిర్మాణం, కాంట్రాక్టర్ల బకాయిల చెల్లింపులు తదితర అంశాలను పరిష్కరిస్తూ పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యతతో ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి పేర్కొన్నారు.పాలమూరు ప్రాంతానికి సాగునీరు అందించడంతో పాటు నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను కూడా ముందుకు తీసుకెళు_న్నట్లు తెలిపారు.

**దేవరకద్రలో రూ.183 కోట్లతో నావీ రోడ్లు:**
దేవరకద్ర నియోజకవర్గంలో సుమారు రూ.183 కోట్లతో 10 నుంచి 12 గ్రామాలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేలా హెచ్ ఏ ఎం పద్ధతిలో రోడ్డు పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.13 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామని, 6,000 కిలోమీటర్లకు పైగా రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఆర్అండ్‌బీ రోడ్ల అభివృద్ధికి సుమారు రూ.2,600 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. దేవరకద్రతో పాటు మక్తల్, వనపర్తి, కొల్లాపూర్, అచ్చంపేట ప్రాంతాల్లో మంజూరైన రోడ్డు పనులను త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు.

**కురుమూర్తి ఘాట్ రోడ్డుకు ప్రాధాన్యం:**
కురుమూర్తి స్వామి దేవస్థానానికి ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు వస్తున్నందున ఘాట్ రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. పనులను త్వరగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

**మూడు మండలాల్లో సమీకృత కార్యాలయాలు:**
దేవరకద్ర నియోజకవర్గంలోని మూడు మండలాల్లో మండల సమీకృత కార్యాలయ సముదాయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ఒక్కో సముదాయంలో పోలీస్ స్టేషన్, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు మహిళా సంఘాలకు అవసరమైన వసతులు కల్పించేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు.వచ్చే వారం టెండర్లు పిలిచి, దసరా నాటికి ప్రక్రియ పూర్తి చేసి నవంబర్‌లో నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**జూరాల నీటిని పొదుపుగా వినియోగించాలి: మంత్రి శ్రీహరి**
జూరాల ప్రాజెక్టు నీటిని ప్రస్తుత పరిస్థితుల్లో జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీరు,




పశువులు, ప్రజల అవసరాలకు నీటిని అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని శ్రీహరి ఆరోపించారు. ప్రాజెక్టు ద్వారా పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు ఇంకా కొన్ని పనులు చేపట్టాల్సి ఉందన్నారు. జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్ వంటి నీటి వనరులను భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మంత్రి పేర్కొన్నారు. రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని, రైతు రుణమాఫీతో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# చిన్న వార్వాల్‌లో ఘనంగా మహా రక్తదాన శిబిరం

**మోదీ జన్మదిన వేడుకల సందర్భంగా 'సేవా సంకల్ప యాత్ర'లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహణ**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, యువత**

**గండీడ్, (ప్రజా జ్యోతి):**
ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని గండీడ్ మండలంలోని చిన్న వార్వాల్ గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం నిర్వహించారు. 'సేవా సంకల్ప యాత్ర'లో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. యువతతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు.సేవా సంకల్ప యాత్రలో భాగంగా..బీజేపీ మండల అధ్యక్షుడు కె. విజయ్‌కుమార్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కన్వీనర్ నరహరి రెడ్డి, కో-కన్వీనర్లు భద్రేశ్వర్, రాజేశ్వరి ఆధ్వర్యం వహించారు. రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఎంతోమంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, ప్రజల్లో సేవాభావాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని నాయకులు పేర్కొన్నారు.ముఖ్య అతిథులుగా గిర్మోని శ్రీనివాస్, శంకర్ నాయక్‌ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకులు, వనపర్తి జిల్లా ఇన్‌చార్జి గిర్మోని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవకు రక్తదానం వంటి కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యమైనవని, యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మల్కయ్య, రాజు, మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రఘు, మండల కార్యదర్శి నరేష్, కోశాధికారి శ్రీనివాస్, మాజీ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు బాలయ్య, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి వనపల్లి నవీన్, గ్రామ బూత్ అధ్యక్షులు సన్యం రాజుతో పాటు బీజేపీ యువ నాయకులు పవన్, కృష్ణ, శ్రీనివాస్, మోహన్, శివ, కురుమయ్య, చెన్నకేశవులు, శ్రీకాంత్, హనుమంతు, గణేష్ తదితరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ యువత, ప్రజలు పాల్గొన్నారు.



# గణనాథుని సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

- పేరూరు, వెంకంపల్లిలో గణపతి మండపాల సందర్శన.. ప్రత్యేక పూజలు

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

కౌకుంట్ల మండలంలోని పేరూరు, వెంకంపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పలు గణపతి మండపాలను దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో గణపతి మండపాలను ఏర్పాటు చేసి ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆల వెంకటేశ్వర్ రెడ్డి అభినందించారు. భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేలా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో దేవరకద్ర నియోజకవర్గ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం కలగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలంతా గణనాథుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గణపతి ఉత్సవ నిర్వాహకులు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మ ని కలిసి వినతి పత్రం అందజేసిన రాజోలి బిజెపి నాయకులు ఉప సర్పంచ్ సంధ్యారెడ్డి

**ఆలంపూర్ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం పథకం అయినటువంటి భారత్ మాల జాతీయ రహదారి ఖఎఎవం జూశీఅత్ 252+000 (జష్ట్రుఅస్త్రవ ఖస్త్రవ ౣఖంశీశ్రీఱ) వాహనదారులు ఎక్కడానికి రోడ్డు పాయింట్ సౌకర్యం ఏర్పాటు చేయకుండా రహదారి నిర్మాణం చేస్తున్నారు రాబోయే రోజుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని 30 గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది అవుతుందని... సర్వీసు రోడ్డు పాయింట్ నిర్మాణము చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని మహబూబ్నగర్ ఎంపీ డి.కె అరుణమ్మ ని గ్రామ ప్రజలు గ్రామ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు కోరారు ఎంపీ అరుణమ్మ సానుకూలంగా స్పందించి సర్వీస్ పాయింట్ సర్వీస్ రోడ్ వచ్చేలా పై అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి మండల అధ్యక్షులు కనికే శశి కుమార్ కొంకతి రాము మాందొడ్డి ఉపసర్పంచ్ భీమన్న రాజోలి గ్రామ ఉపసర్పంచ్ సంధ్య శ్రీరామ్ రెడ్డి వార్డ్ మెంబర్లు గోవర్ధన్ రెడ్డి సోమశేఖర్ రెడ్డి పింజర్ శాలు , తదితరులు పాల్గొన్నారు



# గణేష్ నిమజ్జనంలో డీజేలు నిషేధం..!

**- శబ్ద కాలుష్యానికి చెక్..**
**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**
**- శాంతియుతంగా నిమజ్జన వేడుకలు నిర్వహించాలి: ఎస్పీ జానకి**

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 20**

**( ప్రజా జ్యోతి బ్యూరో ):**

గణేష్ నిమజ్జన వేడుకల సందర్భంగా శబ్ద కాలుష్యానికి అడ్డుకట్ట వేసేందుకు గాను మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ కఠిన నిబంధనలు అమలు చేయనుంది. నిమజ్జన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్‌లకు ఎలాంటి అనుమతి ఉండదని జిల్లా ఎస్పీ దరావత్ జానకిస్పష్టం చేశారు.

ప్రజల శాంతి భద్రతలు, ఆరోగ్యం, ట్రాఫిక్ నియంత్రణను దృష్టిలో ఉంచుకుని పోలీసులు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. శబ్ద కాలుష్య నియంత్రణకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పులు, ఆదేశాలు మరియు అమలులో ఉన్న చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా డీజే ల వినియోగాన్ని అనుమతించబోమని పేర్కొన్నారు.

అనుమతి లేకుండా డీజేలు ఏర్పాటు చేయడం, అధిక శబ్దంతో ప్రజలకు అసౌకర్యం కలిగించడం లేదా పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించడం జరిగితే ఉత్సవ నిర్వాహకులు, డీజే ఆపరేటర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

**చిన్నారులు, వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ:**

అధిక శబ్దం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు, ఇతర సున్నిత వర్గాల ప్రజలకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని పోలీసు శాఖ పేర్కొంది. ఇటీవల నిమజ్జన వేడుకల్లో భారీ శబ్దం, జనసమ్మర్థం కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తిన ఘటనలపై వార్తలు వచ్చిన నేపథ్యంలో ప్రజలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించింది.

**నిర్వాహకులకు పోలీసుల కీలక సూచనలు:**

పోలీసుల సూచించిన నిమజ్జన మార్గం, సమయాలను తప్పనిసరిగా పాటించాలి. ఊరేగింపులో శాంతిభద్రతల పరిరక్షణకు స్వచ్ఛంద సేవకులను ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్ వైర్లు, ట్రాఫిక్, అత్యవసర వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా చూడాలి. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనడం, ఇతరులకు ఇబ్బంది కలిగించడం, పోలీసులతో వాగ్వాదానికి దిగడం వంటి చర్యలకు దూరంగా ఉండాలి. అనుమతి లేని డీజే లు లేదా అధిక శబ్దాన్ని కలిగించే సౌండ్ సిస్టమ్‌లు ఏర్పాటు చేయకూడదు.

**అనుమానాస్పద పరిస్థితులపై వెంటనే సమాచారం:**

నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా అవాంఛనీయ పరిస్థితులు కనిపిస్తే వెంటనే సమీప పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ 8712659360 లేదా అత్యవసర సేవల కోసం 112కు సమాచారం అందించాలని కోరారు. గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సురక్షితంగా, భక్తిశ్రద్ధలతో జరిగేలా జిల్లా పోలీసు శాఖ అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపడుతోందని ఎస్పీ డి.జానకి తెలిపారు. ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించి నిబంధనలు పాటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# రక్తదానం!మరొకరికి ప్రాణదానం!!

## - రక్తదానంలో యువత ముందుకు రావాలి: -అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు






**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి)**

రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చుని,యువత క్తదానంచేయడంపై మరింత అవగాహన పెంచి, స్వచ్ఛంద రక్తదానానికి పెద్ద సంఖ్యలో ముందుకు రావాలని అడిషనల్ ఎస్.పి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.నాగర్ కర్నూల్ ము న్సిపల్ పరిధిలోని కొల్లాపూర్ ఎక్స్‌రోడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నా గర్క ర్నూల్ సహకారంతో ఆదివారం కొల్లాపూర్ చౌరస్తాలోని వినాయక మండపం వద్ద స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ ఎస్.పి వెంకటేశ్వర్లు శిబిరాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిసంవత్సరం వినాయక మండపం వద్ద రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని, రక్తదానంతోపాటు నిత్య అన్నదా న కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజ సేవలో కొల్లాపూర్ ఎక్స్ రోడ్ అసోసియేషన్ యువకులు ఆదర్శంగా నిలుస్తున్నారని, యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో మరింత చురుగ్గా పాల్గొనాలన్నారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, ఆరోగ్యవంతులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడంతో అవసరమైన వారికి ప్రాణధాతలుగా నిలవవచ్చని రక్తదానంపట్ల ఉన్న అపోహలను తొలగించుకుని యువత మరింత ముందుకు రావాలన్నారు.నేడు నిర్వహించిన రక్తదాన శిబిరంలో 38 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాగర్‌కర్నూల్ జిల్లా చైర్మన్ సాయిబాబు, స్టేట్ మేనేజింగ్ కౌన్సిల్ సభ్యులు రమేష్ రెడ్డి,యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ దామగట్ల కుమార్,ట్రెజరర్ కృ ష్ణారావు పాల్గొన్నారు.కొల్లాపూర్ ఎక్స్ రోడ్ అసోసియేషన్ ప్రతినిధులు శివశంకర్ రెడ్డి,వరుణ్, సందీప్ రెడ్డి,లక్ష్మారెడ్డి,అరుణ్ సాయి,నర్సింహా,అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి కోసం రైతుల మొర.. బాసు హనుమంతు నాయుడుకు గద్వాల రైతుల వినతి

## - పంటలు ఎండిపోతున్నాయంటూ ఆవేదన

## - సాగునీరు అందేలా పోరాడాలని విజ్ఞప్తి





**గద్వాల( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 20:**

గద్వాల మండల పరిధిలోని ఆయకట్టు రైతులు సాగునీటి సమస్యపై ఆదివారం బీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాసు హనుమంతు నాయుడును ఆయన నివాసంలో కలిసి తమ సమస్యలను వివరించారు.సకాలంలో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, నీటి ఎద్దడితో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.“మా కోసం మీరు పోరాడాలి.మేమంతా మీకు అండగా ఉంటాం”అంటూ రైతులు బాసు హనుమంతు నాయుడును కోరారు. రైతుల సమస్యలను విన్న ఆయన, సాగునీరు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి,రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ తరపున పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులతో దేవరకద్రకు మహర్దశ

## - రూ.134.98 కోట్లతో హెచ్ ఏ ఎం రోడ్డు.. రూ.40 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి
## - మూడు మండలాల్లో రూ.48 కోట్లతో సమీకృత కార్యాలయ సముదాయాలు
## - కురుమూర్తి ఘాట్ రోడ్డు పనుల పరిశీలన: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యంతో అభివృద్ధి పనులు చేపడుతోందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం మీనుగోనిపల్లిలో రూ. 134.98 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న హెచ్ ఏ ఎం రోడ్డు పనులకు, కౌకుంట్ల మండలం ముచ్చింతలలో రూ. 40 కోట్లతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం కురుమూర్తి ఘాట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు.

### మూడు మండలాల్లో సమీకృత కార్యాలయాలు :

కౌకుంట్ల, మూసాపేట, మదనాపూర్ మండలాల్లో ఒక్కొక్కటి రూ. 16 కోట్ల చొప్పున మొత్తం రూ. 48 కోట్లతో సమీకృత మండల కార్యాలయ సముదాయాలు నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. దసరా సందర్భంగా శంకుస్థాపనలు పూర్తి చేసి, నవంబర్ మొదటి వారంలో నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

దేవరకద్ర మున్సిపల్ కార్యాలయ నిర్మాణానికి అవసరమైన స్థలంపై కూడా చర్యలు తీసుకుంటున్నామని, ప్రత్యామ్నాయ స్థలానికి సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్‌ను మంత్రి కోరారు.

### కురుమూర్తి ఘాట్ రోడ్డుకు ప్రాధాన్యం:

కురుమూర్తి స్వామి దేవాలయానికి వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు ఘాట్ రోడ్డు పనులను వేగవంతం చేయనున్నట్లు మంత్రి తెలిపారు. భక్తుల సౌకర్యార్థం గెస్ట్‌హౌస్‌లను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు.

### దేవరకద్రలో బ్రహ్మోస్ ప్రాజెక్టు:

దేవరకద్ర ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురానున్న బ్రహ్మోస్ క్షిపణి తయారీ యూనిట్ ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. ప్రాజెక్టు కోసం భూములు ఇస్తున్న రైతులకు ఎకరాకు రూ. 20 లక్షల చొప్పున నష్టపరిహారం అందిస్తున్నట్లు చెప్పారు. రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. దేవరకద్రలో రూ. 100 కోట్లకు పైగా వ్యయంతో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, కోర్టు భవనాలు, డిగ్రీ కళాశాల, మదనాపురం వద్ద రూ. 6 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి తదితర అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వివరించారు.

### పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై మంత్రి వ్యాఖ్యలు:

పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తయ్యాయని గత పాలకులు చెప్పిన విషయం వాస్తవం కాదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

### తాగునీటిని పొదుపుగా వినియోగించాలి: మంత్రి వాకిటి శ్రీహరి

నీటి లభ్యత తగ్గుతున్న పరిస్థితుల్లో తాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. రైతులకు నీటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని తెలిపారు. కృష్ణా నదిలో నీటి లభ్యత తగ్గిందని, జూరాల నుంచి వచ్చే నీరు రామన్‌పాడు, కోయిల్‌సాగర్, మక్తల్, పాలమూరు, కొల్లాపూర్ ప్రాంతాలకు కీలకమని చెప్పారు. రానున్న నెలల్లో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైతులు, ప్రజలు నీటిని జాగ్రత్తగా వినియోగించాలని కోరారు.తాగునీటిని కాపాడుకోకపోతే భవిష్యత్‌లో మనుషులతో పాటు పశువులు, పక్షులు, ఇతర జీవులకు కూడా నీటి సమస్య ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నీటి సమస్యపై రాజకీయాలకు తావివ్వకుండా అందరూ సంయమనంతో వ్యవహరించాలని కోరారు.







### అభివృద్ధి పనులకు మరింత ప్రాధాన్యం: ఎమ్మెల్యే జి ఎం ఆర్

దేవరకద్ర నియోజకవర్గంలో గత ప్రభుత్వం రహదారుల అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించిందని ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. కురుమూర్తి ఘాట్ రోడ్డు పనులు సుమారు రూ. 110 కోట్లతో కొనసాగుతున్నాయని తెలిపారు. మదనాపురం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాన్ని రూ. 6 కోట్లతో పూర్తి చేసి ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పీ దరావత్ జానకి, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని, దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పరిపూర్ణం కు గౌరవ డాక్టరేట్ ప్రధానం

- గౌరవ డాక్టరేట్ ను అందించిన మెంబర్ గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ జర్మనీ  జోన్ బర్గ్ జార్జ్ పీటర్ -  కందనుల్ కే గర్వకారణం

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి బ్యూరో )**

నాగర్ కర్నూలు జిల్లా తెలకపల్లి మండలం నడిగడ్డ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎరుకలి పరిపూర్ణం కు నెంబర్ గ్లోబల్ అక్రిడేషన్ కౌన్సిల్ జర్మనీ జోహేన్స్బర్గ్ జార్జ్ పీటర్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. శనివారం పాండిచ్చేరిలోని షణ్ముగ రెసిడెన్సి లో జరిగిన గౌరవ డాక్టరేట్ ప్రధానోత్సవం కార్యక్రమంలో పరిపూర్ణం ను సన్మానించి గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు.పత్రికా రంగంలో ఉత్తమ కథనాలు అందిస్తూ సామాజిక చైతన్యం కోసం మూఢనమ్మకాలు సాంఘిక వివక్ష తదితర రంగాల పై కథనాలు రాస్తూ సుదీర్ఘ కాలం పాటు పత్రికా రంగంలో విశేష కృషి అందించిన ఎ రుకలి పరిపూర్ణం  గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. పరిపూర్ణం తోపాటు దేశవ్యాప్తంగా 26 మందికి గౌరవ డాక్టరేట్  ఇచ్చారు. ఈ సందర్భంగా పీటర్ మాట్లాడుతూ సమాజంలో ఒక రంగంలో విశేష కృషి చేస్తున్న సామాజిక కార్యకర్తలకు యూనివర్సిటీలు సంస్థలు గౌరవ డాక్టరేట్ లను అందజేస్తుందని గుర్తు చేశారు. డాక్టరేట్ పొందిన వారికి ఇకనుండి సామాజిక సేవ లో మరింత బాధ్యత పెరిగిందని అభిప్రాయపడ్డారు. సమాజసేవలో స్వచ్ఛత మానవత్వంలో ముందుండి మనమంతా కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిపిఎం నాయకులు జాన్ వెస్లీ తమ్మినేని వీరభద్రం కూనమనేని  సాంబశివరావు హాజరు అయ్యారు. ఇటీవల  హైదరాబాదులోని బాగ్ లింగంపల్లి  సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన నవ తెలంగాణ 11వ వార్షికోత్సవంలో ఉత్తమ వార్తా కథనాలు అందించినందుకు ఉత్తమ  అవార్డును అందజేశారు. గతంలోనూ అనేక మార్లు అవార్డులు అందుకున్న విషయం మనకు తెలిసిందే. కర్నూలు జిల్లా కేంద్రంలో 2012 లో అప్పటి విద్యా శాఖ మంత్రి డొక్క మాణిక్య వరప్రసాద్ చేతుల వీఆర్ బొమ్మ రెడ్డి అవార్డు అందజేశారు. ఆ తర్వాత 2013లో రాజమండ్రిలో మరోసారి వీఆర్ బొమ్మ రెడ్డి అవార్డును అందుకున్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహబూబ్నగర్లో రోనాల్డ్ రోజు ఉత్తమ జర్నలిస్టు అవార్డును అందజేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మరోసారి ఉత్తమ జర్నలిస్టు అవార్డును..అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతి లో వల్లూరి ఫౌండేషన్ తెలంగాణ సాంస్కృతిక శాఖ



ఆధ్వర్యంలో మరోసారి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డును ప్రధానం చేశారు. ఆదివారం  ఎరుకలి పరిపూర్ణముకు గౌరవ డాక్టరేట్ పొందడం ద్వారా కందనూరు జిల్లాకే గర్వకారణం అని శ్రేయోభిలాషులు, కవులు, అదేవిధంగా టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా ప్రతినిధులు వెంకట్ స్వామి, సయ్యద్ షఫీ ఆయన మిత్రులు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు

## అంగంపల్లి గోవర్ధన్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

## - పాలకొండలో విగ్రహానికి పూలమాల వేసి

## నివాళులర్పించిన డీసీసీ అధ్యక్షుడు అంగంపల్లి సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 20 (  ప్రజా జ్యోతి బ్యూరో ):**

అంగంపల్లి గోవర్ధన్ జయంతి సందర్భంగా పాలకొండలోని వ్యవసాయ క్షేత్రంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డీసీసీ అధ్యక్షులు అంగంపల్లి సంజీవ్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ తదితరులు గోవర్ధన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ జయంతిని పురస్కరించుకుని ఆయనను స్మరించుకోవడం పట్ల కార్యక్రమంలో పాల్గొన్న వారు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంజీవ్ ముదిరాజ్ మాతృమూర్తి డా. విజయలక్ష్మి, సతీమణి అనుపమ, శివశంకర్, ఎస్సీ సెల్ పసుల రాజు, మత్స్య శాఖకు చెందిన గోనెల శ్రీనివాసులు, బాల్‌రెడ్డి, ఎం.ఏ. ఖలీం, బోరెమోని చందు యాదవ్, చెర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## గాజులపేటలో రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**ఆలంపూర్ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణం లో గాజులపేట లో రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. అనంతరం గణపతి విగ్రహాన్ని దర్శించుకున్న.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షా వలి ఆచారి, సింగిల్ విండో ప్రస్తుత మాజీ చైర్మన్ లు.. పోతుల మధుసూదన్ రెడ్డి, సంకాపురం రాముడు.. తదితరులు పాల్గొన్నారు



# చిన్నంబావి మండల కేజీబీవీలో విద్యార్థి తల్లిదండ్రులకు నీడ కరువు

చిన్నంబావి,సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)

చిన్నంబావి: మండల కేంద్రంలోని మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొల్లాపూర్ నియోజకవర్గంలోని చిన్నంబావి మండల కేజీబీవీలో విద్యార్థుల తల్లిదండ్రులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఆదివారం పిల్లలను చూసేందుకు వచ్చే తల్లిదండ్రులు, సంరక్షకులకు కూర్చునేందుకు షెడ్డు లేక ఎండలోనే నిరీక్షించాల్సి వస్తోంది. పిల్లలతో మాట్లాడేందుకు, ఇంటి నుంచి తీసుకొచ్చిన భోజనం అందించేందుకు నేలపైనే కూర్చోవాల్సిన పరిస్థితి నెలకొంది.ఎండ.. వానలో అవస్థలు కేజీబీవీ ఆవరణలో తల్లిదండ్రులు కూర్చునేందుకు కనీసం రేకుల షెడ్డు కూడా ఏర్పాటు చేయలేదని వారు తెలిపారు. ఎండ, వాన నుంచి రక్షణ లేక పిల్లలతో కలిసి ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే తల్లిదండ్రులకు కనీసం కూర్చునే వసతి కల్పించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అపరిశుభ్రత.. దోమల బెడద తల్లిదండ్రులు కూర్చునే ప్రదేశంలో చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు పేరుకుపోయాయని, దోమల బెడద కూడా ఉందని వారు తెలిపారు. అపరిశుభ్ర వాతావరణంలో పిల్లలతో కలిసి భోజనం చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.షెడ్డు ఏర్పాటు చేయాలి మంత్రి సొంత మండలంలోనే కేజీబీవీ వద్ద విద్యార్థి తల్లిదండ్రులకు కనీస వసతులు లేకపోవడంపై వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేజీబీవీ వద్ద వెంటనే రేకుల షెడ్డు ఏర్పాటు చేసి, పరిసరాలను శుభ్రం చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. మంత్రి, సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.





# ఘనంగా కొనసాగుతున్న గణేష్ ఉత్సవాలు

## - శివశక్తి యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద పంపిణీ

నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గణేష్ ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 1 లో 15వ,వార్షిక గణపతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం నాడు శివశక్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీవాసులకు అన్నప్రసాదపంపిణీ నిర్వహించారు.ఈ.సందర్బంగా నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, మాజీ వైస్ చైర్మన్ బాబురావు గణపతి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్న ప్రసాద పంపిన కార్యక్రమాన్ని ప్రారంభించారు.భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని పూజించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.కార్యక్రమంలో కాలనీవాసులు,శివశక్తి యూత్ అసోసియేషన్ స భ్యులు అజయ్,భాను ప్రకాష్,అక్షయ్ కుమార్,శ్రీకర్, నరేష్,ప్రసాద్,చందు,మహేష్ పాల్గొన్నారు.



# బీరం హర్షవర్ధన్ రెడ్డిని పరామర్శించిన.. పైలట్ రోహిత్ రెడ్డి, వంశీకృష్ణ

## - బీరం లక్ష్మారెడ్డి చిత్రపటానికి ఘన నివాళి

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి బ్యూరో)

పితృవియోగంలో ఉన్న కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, తండ్రి బీరం లక్ష్మారెడ్డి శుక్రవారం అనారోగ్య రీత్యా మృతి చెందిన విషయం విధితమే.. ఆదివారం తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, కొల్లాపూర్ నియోజక వర్గం ఎత్తం గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ క్షేత్రం వద్ద సందర్శించి, మృతి చెందిన బీరం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి భగవంతుడు మనోధర్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. నాయకుల వెంట కాంగ్రెస్ మార్కెట్ చైర్మన్ ఏ గోపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.





# పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామిని దర్శించుకున్న న్యాయమూర్తి

గద్వాల సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి ప్రతినిధి)

:గద్వాల అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కం అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి టి.లక్ష్మి పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు న్యాయమూర్తికి పూర్ణకుంభ స్వాగతం పలికి,స్వామివారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.అనంతరం చాతుర్మాస్య దీక్షలో ఉన్న ఉడిపి పలిమారు పీఠాధిపతులు శ్రీ విద్యాధీశ తీర్థ స్వామీజీని న్యాయమూర్తి దర్శించుకుని,స్వామీజీ ఆశీస్సులు పొందారు.

# కేశంపేటలో శివ భక్త బృందం ఆధ్వర్యంలో 'ఇరుముడి' ప్రదర్శన

**రెవల్లి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని కేశంపేట గ్రామంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శివ భక్త బృందం ఆధ్వర్యంలో 'ఇరుముడి' చలనచిత్రాన్ని ప్రదర్శించారు. గ్రామంలోని వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి గ్రామస్థులు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై చిత్రాన్ని వీక్షించారు. భక్తిభావాన్ని పెంపొందించే ఉద్దేశంతో శివ భక్త బృందం సభ్యులు ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించింది. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు యువతలో భక్తిభావాన్ని, సన్మార్గాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని గ్రామస్థులు పేర్కొన్నారు. కార్యక్రమంలో శివ భక్త బృందం సభ్యులు, స్థానిక కాలనీ యువకులు, భక్తులు పాల్గొన్నారు.




## పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ

## ఘనంగా నిర్వహించిన ముదిరాజ్ సంఘం నాయకులు..

## విగ్రహ దాత టైగర్ రవీంద్రకు అభినందనలు

**గండీడ్, (ప్రజా జ్యోతి):**

గండీడ్ మండలం కొమిరెడ్డిపల్లి గ్రామంలో పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆదివారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోయిని గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, ముదిరాజ్ సంఘం నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.విగ్రహ దాతగా టైగర్ రవీంద్రకొమిరెడ్డిపల్లి గ్రామంలో పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠాపనకు విగ్రహ దాతగా టైగర్ రవీంద్ర ముందుకు రావడం పట్ల ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆయన పోరాట స్ఫూర్తి, సేవా భావాలను భావితరాలకు పరిచయం చేసే అవకాశం కలుగుతుందని నాయకులు పేర్కొన్నారు.ముదిరాజ్‌ల ఐక్యతకు ప్రతీకగా భూమిపూజముదిరాజ్ సంఘం సభ్యులు ఐక్యంగా ముందుకు సాగుతూ సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని కూడా అందరి సహకారంతో ఘనంగా నిర్వహించాలని కోరారు. గ్రామంలో పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటు కావడం గర్వకారణమని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఏవి రాములు, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నీరటి రాములు, ఉపసర్పంచ్ జంగల్ల భీమయ్య, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు శాఖ వెంకటయ్య, హర్షవర్ధన్, బంటు నర్సప్ప రిటైర్డ్ ఉపాధ్యాయులు ఆంజనేయులు, బోయిని శ్రీనివాస్, జంగల్ల వెంకటయ్య, ఆర్సిరెడ్డిపల్లి గోపాల్, కొమిరెడ్డిపల్లి యువ నాయకులు కుడుముల రాజు, వెంకట్, రాములుతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# బెక్కెం నేలబిల్కులో బెల్ట్ షాపులకు వేలం పాట!

## (మద్యం బెల్ట్‌షాపులకు రూ.56 వేల వేలం!

## - కుటుంబాలు రోడ్డుపాలు.. పట్టించుకోని అధికారులు!

**చిన్నంబావి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)**

మద్యం విక్రయాల ప్రభావంతో గ్రామీణ కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్న నేపథ్యంలో.. వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం బెక్కెం నేలబిల్కులో బెల్ట్‌షాపులకు వేలం నిర్వహించినట్లు సమాచారం రావడం గ్రామస్తుల్లో ఆగ్రహం రేపింది. మద్యపాన నిషేధానికి సర్పంచ్, వార్డు సభ్యులు తీర్మానం చేసినట్లు స్థానికులు చెబుతుండగా.. రైతు కమిటీ ఆధ్వర్యంలో వేలం నిర్వహించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.రోజువారీ కూలి, వ్యవసాయ ఆదాయంపై ఆధారపడే కుటుంబాల్లో మద్యం ఖర్చులు భారంగా మారుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు. యువత మద్యానికి బానిసైతే కుటుంబాల ఆర్థిక పరిస్థితితో పాటు గ్రామీణ సామాజిక జీవనంపైనా ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీ పాలకవర్గం మద్యపాన నిషేధానికి తీర్మానం చేసినప్పుడు దాని అమలుకు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు.. బెల్ట్‌షాపు వేలం వ్యవహారంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. వేలానికి అధికారిక అనుమతులు ఉన్నాయా? ఎవరి ఆధ్వర్యంలో వేలం జరిగింది? అనే అంశాలపై విచారణ జరపాలని కోరుతున్నారు.గ్రామ ప్రజల ప్రయోజనాలను పక్కనపెట్టి మద్యం వ్యాపారానికి ప్రాధాన్యం ఇవ్వొద్దని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. వేలం ప్రక్రియను నిలిపివేసి, గ్రామ తీర్మానాన్ని గౌరవించాలని.. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



